# అప్పన్న



సిరివెన్నెల కురుస్తూంది. నైటుక్వీను వలస్తూంది. కొద్దిగా చలి వేస్తూంది. కప్పుకున్న తువ్వాలు చలికి ఆగడంలేదు. దూరంగా నక్కలు కూతపెడుతున్నాయి. కలనలు పడుకున్న గదిలో సద్దణగలేదు. అప్పన్నకి నిద్ర పట్టడంలేదు.

ఇవాళ కంపెనీలో పెద్ద ఉత్సవం జరిగింది. కంపెనీ మైదానాన్ని వారం రోజులు పాలిష్ చేసేరు. ముగ్గులు పెట్టినట్టుగా పరుగుదారులు, ఆటల గీటులు సున్నంతో పోసేరు. జండాలు నాటేరు. రాటలు పాతేరు. రంగులు వేసేరు. రంగురంగుల కాగితపు జెండాలతో తోరణాలు కట్టేరు. అతిథులకు గుడారాలు వేసేరు. అందులో సోఫాలు, కుర్చీలు, బెంచీలు తరగతివారీగా అమర్చేరు. మూడు గంటల నుండి పురంలో ఉన్న ఘరానా పెద్దమనుష్యులు,

పసుమర్తి
ఈశ్వర సుబ్బారావు

సివిల్ ఆఫీసర్లు, మిలిటరీ ఆఫీసర్లు, వాళ్లతో వాళ్ల భార్యలు, సుబేదారులు, జమేదార్లు, గుమాస్తాలు వారి వారి తాహతునుబట్టి కార్లమీద, స్కూటర్లమీద, సైకిళ్లమీద, కాలినడకని జోడుజోడుగా, గుంపుగుంపులుగా చేరుకోవడం మొదలుపెట్టేరు. మైదానం చుట్టూ చిల్లర సిపాయీలు గూడు కట్టేరు. గుడారాలలో తరతమ స్థానాలలో ఆఫీసర్లు, అతిథులు కూర్చున్నారు. అన్ని ఏర్పాటులు చూసేందుకు,చేసేందుకు ఎ కంపెనీ లెఫ్టినెంటు హడావిడిగా తిరగడం మొదలు పెట్టేడు. అతని వెనక అతని బొచ్చుకుక్క అంత హడావిడిగాను తిరుగుతూంది. కళ్లు పెత్తనం అంతా ఆ లెఫ్టినెంటుదే. మధ్యమధ్య లెఫ్టినెంటు భార్య తియ్యని గొంతుకతో "జానీ" అని కుక్కను పిలుస్తూంది. అది వస్తూంది. దాన్ని ఒళ్లో పెట్టుకుంటుంది. పక్కఆఫీసరు ఒక చిరునవ్వు విసురుతాడు. అతనితో ఆ మేలురకం జూలుకుక్క పుట్టు పూర్వోత్తరాలు, పెడిగ్రీ పూసుకొని పొగుడుతుంది. తల నిమురుతుంది. ముద్దు పెట్టుకుంటుంది. కుక్క కుయ్ కుయ్‌మని దిలాసాగా గునుస్తూంది, ఆఫీసర్ని తైరుగాట్టే ఎన్. జి. ఓ. లా.

వెన్నెలతేడు నైటుక్వీనుకి వలపుకీలు విప్పుతున్నాడు. చల్లని గాలి నైటుక్వీనుకి గిలిగింతలు పెడుతూంది. నైటుక్వీను పులకించి తియ్యని వలపులు విరజిమ్ముతూంది. కలనలు గదిలో సద్దణగలేదు. అప్పన్నకి నిద్ర పట్టడంలేదు.

పెద్ద కమాండరు కలనల్ వచ్చేడు. అందరు లేచేరు. కలనల్ అందర్ని కూర్చోమని సంజ్ఞ చేసేడు. చేసిన సలాములు అందుకున్నాడు. అందరు కూర్చున్నారు. అటూ ఇటూ కలవలు చూచేడు! అతని వెనక లెఫ్టినెంటు, అతని కుక్క నిలుచున్నారు. లెఫ్టినెంటు భార్య కూర్చున్న పెద్ద సోఫాపక్కన ఖాళీ ఉంది. లెఫ్టినెంటు చూపించేడు అందులో కూర్చోమన్నట్టు వేయి జాముల మందస్మితం చేస్తూ. ఆమె పక్క కలవలు కూలబడ్డాడు. ఆమె అదిరి ఎగిరిపడ్డది. కిలకిలా నవ్వింది. లెఫ్టినెంటు గలగలా నవ్వేడు. అందరి ముఖాలు వికసించేయి. మైదానమంతా హాస్యాల తోటి, పిచ్చాపాటీల తోటి, నవ్వులతోటి కులాసాగా, అందంగా, ఆనందంగా ఇంద్రసభలా ఉంది.

నాలుగు గంటలకి పోటీలు జరిగేయి. రకరకాల పోటీలు... అందులో అప్పన్న ఫాలోయర్సు రేసు అంటే దాసీజనం పోటీలలో పాల్గొన్నాడు. అందుకే ఇలా నిద్ర పట్టక తపించిపోతున్నాడు. ఎందు కిలా బడిదిగిపోయేనా అని తిట్టుకుంటున్నాడు. ఆలోచిస్తున్న కొద్దీ బుఱ్ఱ కొట్టుకోవాలనిపిస్తూంది. జుత్తు పీక్కోవాలనిపిస్తూంది. నిద్ర ఒకంతట పట్టకుండా ఉంది. కుక్కట! తానొక కుక్కట!

అప్పన్న మనస్సులో వెన్నెల మంటలు! అప్పన్న నిట్టూర్పులలో నైటుక్వీను వాసనలు! కలనలు గదిలో సద్దణగలేదు. అప్పన్నకి నిద్ర పట్టలేదు.

ఇదివరకు తనని ఆఫీసర్లు అవమానించకపోలేదు. కుక్కకన్నా, గాడిదకన్నా, పందికన్నా నీచంగా చూసేవారు. అవి తనలాటివాళ్లకి అనవాయితీ

*కోరికలు పడగవిప్పితే అంతస్థులు అడ్డుకావు. తృప్తి నివ్వగల యవ్వనం సవాల్ చేస్తే, నరాలు పట్టు తప్పినా, నరాలలోని రక్తం ఉరకలు వేస్తుంది. ఆ మైకంలో రేపు కనిపించదు — అది ఎంత భయానకంగానీ. కోరికలను నిద్ర పుచ్చదలచిన మనిషిని, కోరికలే నిద్ర లేపుతాయి ... కోరిక తీరే వరకు, అతడు నిద్రపోలేడు.*

ఆవీ, యజమానిదగ్గిర భయభక్తులతో మెలగాలనీ అప్పన్న నాన్న బోధించేడు. అబ్బో! అప్పన్న నాన్న పెద్ద బొర్లోరు పని చేసేడు. దొరలతో తప్పన్న దేశాలు తిరిగేడు. లండను వెళ్ళేడు. విశాపీ అయినా ఇంగ్లీషు గళగ్రాహిగా దొరలలా మాట్లాడేవాడు. అందుకే అప్పన్నకి వాళ్ళ నాన్నమాటపై అంత గురి. అప్పన్నకి తిట్లు తినడం, దెబ్బలు తినడం, గదమాయింపులు సహించడం, దాసోహం అని అరవచాకిరీ చెయ్యడం ఒక విధాయకంగా తోచేవి. బానిసత్వంగా అప్పన్నకి ఎన్నడూ తోచేవి కావు.

అయితే ఇవాళ సుప్త చైతన్య భుజంగాన్ని కెరలించింది దాసజనం పోటీ! కలనలు గదిలో సర్దుణగ లేదు. అప్పన్నకి నిద్ర పట్టలేదు.

లెఫ్టినెంటు భార్య నవ్వింది. సూరిగాడు నవ్వేడు. లెఫ్టినెంటు భార్య అందంగా ఉంటుంది. ఎలా అందంగా ఉంటుంది అని అడిగితే అప్పన్న చెప్పలేకపోవచ్చు. అబ్బో! మహాకవులే ఆడదాని అందాన్ని చదువరి ఊహ సహాయం లేనిదే బట్వాడా చేయలేకపోయేరు. అయితే అప్పన్నకి ఆడదాని అందం గురించి విలవలున్నాయి. ఆడది పిక్కలా కనిపించాలి. బంతిలా ఉండాలి. నాజూకైన, అతి కురచలైన అధునాతన దేవతా వస్త్రధారణలలోంచి ఎత్తైన ఏనుగ పిరుదులు, అందుకు తగ్గ తొడలు, గుచ్చుకువచ్చే గబ్బిగుబ్బలు, మిసమిసలాడే బాహువులు, పాములా వంపులు తిరిగే నడివూస. ఒయ్యారాల నడలకి లయగా ఎగిరి పడుతూ, మిలమిలలాడుతూ, ముందుకు పడుతూ, లాస్యం చేస్తూ, మెరికలు తిరుగుతూ విన్యాసిస్తూ ఉంటే, ఆరోగ్యవంతుడు, బలవంతుడు, ఉద్రేకవంతుడు అయిన యువకుడి ఊహ ఎక్కడికి వెడుతుందో అప్పన్నకికూడా లెఫ్టినెంటు భార్యని చూస్తే అక్కడికే మనసు పోయి చవులూరించి కలవరపెడుతూంది! కండచక్కెరలాంటి ఆమె తన్ను చూచి నవ్వింది. అందరిలో హుందాగా తిరిగే సూరిగాడు నవ్వేడు. ఆమె విరగబడి నవ్వింది. ఆమెమీద కసిగా ఉంది. ఎలా తీరుతుంది? తాను కేవలం ఆఫీసర్ల మెస్సులో దాసుడు. వాళ్ళది అంతా ఒక ప్రపంచం!

అప్పన్న తలలో పులిమార్కు అగ్గిపుల్ల భగ్గుమంది. కలనలు గదిలో సర్దుణగలేదు. అప్పన్నకి నిద్ర పట్టలేదు.

లెఫ్టినెంటు భార్య తన్ను చూచి నవ్వింది. మరి ఆమెను చూచి జవానులంతా నవ్వేరు. సంగీతపు కుర్చీలట! బ్యాండు వాగుతున్నంతసేపు ఏం తిరిగిందని! గుఱ్ఱం కదను తొక్కింది. ఒయ్యారం ఒలకబోసింది. ఆ ఒయ్యారానికి అందరి మొగాళ్ళకి అదే ఆనందం! 'ఛా! మనాడోళ్ళు అయితే ఇలా బడిదిగిపోతారా? ఛా!' అప్పన్న తుప్పున ఉమ్మేశాడు. చూస్తున్నాడు. 'ఇవాళ లెఫ్టినెంటు భార్య కాళ్ళు భూమిమీద లేవు. గాలిలో ఈదుతూంది. కలనలుతో అనే మాటలు, హాస్యాలు, నవ్వులు! మరో ఆట ఆడేరు గొప్పోళ్ళు, గొప్పోళ్ళ భార్యలు. మగరాయళ్ళకి గంతలు కట్టేశారు. ఆళ్ళ సేతికి బిళ్ళలిచ్చేరు. భార్యల్ని ఏభై గజాల దూరంలో నిలబెట్టేరు. వాళ్ళ చేతుల్లోకూడా బిళ్ళలు పెట్టేరు. బిగులూదేసరికి మగాళ్ళు పరిగెత్తుకొని

(తరువాయి 35 వ పేజీలో)



# నా అనుభవం-కోళ్ళ పెంపకం

కోళ్లను పెంచడం అనేది కొంచెం కష్టమే అనవచ్చు. హెచ్. ఎస్. సి. చదివి యింట్లో కూచున్న నేను ఎటూ తోచక కొట్టుమిట్టాడుతూ 6 నెలలు గడిపాను. కొంతమంది పిల్లలు కాష్‌బాక్స్ అని పెట్టుకుంటారు. అలాగే నేను ఓ రెండు సంవత్సరాల క్రితం కాష్‌బాక్స్ వోపెన్ చేశాను. చటుక్కున ఒక రోజు జ్ఞప్తికి వచ్చింది. దానిని తెరిచి చూడగా 100 రూ. ఉన్నవి. ఇంట్లో ఉండి ప్రతి పైసకు అమ్మా నాన్నల నడగడం సిగ్గనిపించింది. స్త్రీకి కొంత స్వాతంత్ర్యం అవసరం. ఈ రూపాయలతో ఏదో ఒకటి కృషి చేయాలి అనుకొన్నాను. 50 రూపాయలతో మా గ్రామములో చిన్న చిన్న దేశి కోడిపిల్లలు తక్కువ ఖరీదుకు కొన్నాను. అవి తెచ్చిన రెండు నెలలకు గుడ్లకు వచ్చాయి. ఆ గుడ్లను ఒక్కటీ తిండికి ఖర్చు చేయక అమ్మినాను. రెండు నెలల్లో 50 రూపాయలు తయారుచేసి దాచి ఉంచిన 50 రూ. మొత్తము 100 రూపాయలకు కోళ్లకు ఇనుపజాలి కొన్నాను. మా యింట్లో ఒక వరండా అటువంటిది ఖాళీగా ఉంటుండె దానికి జాలి కట్టించి 4, 5 బస్తాల చిట్టు పోశాను. నెల నెలకు ఆ చిట్టు తీసి కొత్తచిట్టు పోయవలసియుంటుంది.

ఇలా ఉండగా ఒక రోజు మా బి. డి. ఒ. గారు వైట్‌లెగ్‌హారన్ మేలుజాతికోళ్ళు సబ్సిడిపై యిచ్చి పోయారు. వాటి గుడ్లు కల్తీకాకుండా ఉంటే మళ్ళీ వారే వాటి గుడ్లు ఒక్క గుడ్డుకు 37 పైసల చొప్పున తీసికొనగలరు. దేశికోళ్ళు పెంటపై తవ్వుకొని తింటాయి కాని ఈ మేలుజాతికోళ్లకు ప్రత్యేకదాన తయారు చేయవలసి యుంటుంది.

9 కె. జి. చేపపొట్టు, 26 వేరుశెనగపిండి, 36 మొక్కజొన్నలు, సజ్జజొన్నలు, గోధుమలు, 26 తవుడు, 3 మినరల్‌మిక్చర్ మొత్తం 100 కె. జి. ఈ పాళ్లలో దాన తయారుచేసి రోజు కోళ్ళకు పెట్టవలెను. బజార్లలో దొరుకు ఒక దానడబ్బ కొని తెచ్చుకోవలెను. మనవి పెద్దఫారమ్ కాదుకదా ఏదో ఒక దానడబ్బ చాలు. పెద్దఫారమ్ అవుతే అసలు కోళ్లను విడిచిపెట్టక ఎప్పుడూ వాటిగదులలోనే వుంచుతారనుకోండి.

'బైఫరాన్‌టాబిలెట్సు' ఒక గ్యాలను నీళ్లలో ఒక గోలీకలిపి పెట్టవలెను. ఇవి మనకు అందుబాటులో లేకుంటే వేపచెక్కలు ఉడకవేసిన నీరు చల్లార్చి కోళ్లకు నీరు పెట్టిన చాలామంచిది. క్రిములూ అవి చనిపోతాయి. రోగాలు కూడా రావు. కొన్నికోళ్ళు గుడ్డు, పైపొర లేకుండా పెడ్తాయి. అటువంటి కోళ్లకు ప్రత్యేక శ్రద్ధ తీసికొనవలయును. గుడ్లు వాడిన తరవాత పైపుచ్చెలు దంచి దాన కలిపి గోలీలు వేయవలెను. ప్రతి 6 నెలలకు ఒక పర్యాయం కోళ్లకు యింజక్షనులు యిప్పించవలెను. ఇంజక్షనులు యిప్పించినా అప్పుడప్పుడు కోళ్ళు పాలిపోవుచూ, జుట్లు నల్లబడుతూ ఉంటవి.

అందుకోసం మనం ఏదో చికిత్సలు చేసుకోవాలి. సర్ది అదీ అవుతే "జిందాతిలస్‌మాత్" త్రాగుతాము చూడండి. ఆ సీసాలు మనవద్ద స్టాకుగా యుండాలి. కోడి కొంచెం పాలిపోయినట్లు ఉంటే ఒక టీస్పూను నీళ్లలో రెండు చుక్కలు వేసి వాటినోట్లో జారవిడువవలెను. నయమగువరకు ఉదయం విడిచేముందు వేయటం మంచిది. కోళ్ళగూట్లో పేను అదీ ఎప్పుడైనా ఉంటే "గెమాక్సిన్" పొడి చల్లటం మంచిది.

మనం కోళ్ళదాన కొనాలంటే అర్ధ రూపాయకు కిలో దొరుకుతుంది. కానేకన్న దాన తయారుచేసుకోవడం మంచిది. మరియు "గిన్నిగ్రాస్" విత్తులు కొన్ని మన కూరగాయలతోటల్లో చల్లించి దాని ఆకు గుడ్లకు వచ్చే కోళ్లకు వేయాలి.

ఇప్పుడు నా వద్ద 20 మేలుజాతివి, 10 దేశివి ఉన్నాయి. మేలుజాతిగ్రుడ్లు దేశికోళ్లకు పొదగవేసి బ్రాకుకు సప్లయి చేస్తుంటాను. ఈ పిల్లలు చేయడంకూడా ఏప్రిల్, మే, జూన్ నెలలు చేయవు. డిసెంబరు, జనవరి నెలల్లో చేసిన పిల్లలు చలికి బ్రతకవు. ఈ విషయాలన్నీ ఎవరో చెప్పినవి కావు; స్వానుభవం. మధ్యతరగతికులు యిలా 20 లేక 30 కోళ్ళు పెంచుకుంటే ఆడవారికి ఆదాయంగానూ ఉంటుంది, కుటుంబానికి సాయపడినట్లు ఉంటుంది. ★

కె. భారతీరెడ్డి

( 31 వ పేజీ తరువాయి)

పోయేరు. కనిపెడుతున్నా కలనలు గడుసోడు. కొద్దిగా గంత ఎత్తి చూసుకున్నాడు. మగాళ్ళు ఆడాళ్ల మీద పడిపోతారా అనుకున్నాం. కలనలు లెఫ్టినెంటు భార్యమీదికే పోయేడు. భార్యలు కెవ్వుమన్నారు. మైదానం గొల్లుమంది! ఆడ, మగ దొమ్మీ అయింది. లెఫ్టినెంటు భార్య కెవ్వుమంది. ఆమె చేతిలో బిళ్ల కలనలు లాక్కుపోయేడు. మగాళ్ళు తిరిగి పరిగెత్తుకొని వచ్చేసేరు. అంతా కనుమూసి విప్పేలోగా జరిగిపోయింది! జవానులు పళ్లికిలించేరు. ఒకరి ముఖం ఒకరు చూసుకున్నారు. ఆరుముగం పక్కన నవ్వి ఆపుకున్నాడు. తక్కినవాళ్ళు వాడిని గదమాయించేరు. అందరూ అదే ఆనందం ... ఏమిటీ ఆట? మగాళ్ళు గంతలు కట్టుకొని ఆడాళ్ళమీద పడటం, గోల, దొమ్మీ, మెరుపులు, ఫులకలు. . . నవ్వేరు. అందరు నవ్వేరు. లెఫ్టినెంటు భార్య ఒంటిమీద తెలివి లేదు.'

అప్పన్న అభిప్రాయాలు అప్పన్నవి. అప్పన్న విలవలు అప్పన్నవి. అప్పన్న అభిప్రాయాలను, నైతికమయిన విలవలను మనం ఒప్పుకోకపోవచ్చు. కలనలు గదిలో సద్దణగలేదు. అప్పన్నకి నిద్ర పట్టలేదు.

తరవాత దాసుల పోటీ. రెండు రాటలకి అడ్డంగా కట్టిన కఱ్ఱకి యాపిల్‌పళ్ళు వేలాడగట్టేరు. వాళ్ల చేతులు వెనక్కి విరిచి కట్టేరు. ఏభై గజాల దూరంలో నిలబెట్టి బిగులాదేసరికి పరిగెత్తి వేలాడుతున్న యాపిల్‌ని కరుచుకొని, తిరిగి ఎవరు మొదట వస్తే వారికి మొదటి బహుమానం. బిగు లూదేరు. అప్పన్న పరిగెత్తేడు. నోటితో యాపిల్‌ని అందుకోబోయేడు. నోరు చాచి ఎగిరేడు. యాపిల్ పంటికి తగిలి ఎగిరిపోయింది. మళ్లీ ఎగిరేడు. యాపిల్‌పండు మళ్లీ ఎగిరిపోయింది. ఇలా అందరూ నోరు చాచుకొని ఎగురుతూనే ఉన్నారు. యాపిల్‌పళ్ళు అందకుండా ఎగురుతూనేఉన్నాయి. చేతులు విరిచికట్టి ఉండడం చేత కొంతమంది ఎగిరి తూలిపడుతున్నారు. మళ్లీ ప్రయత్నం చేస్తున్నారు. ఈలోగా లెఫ్టినెంటు భార్య జూలుకుక్కను పిలిచి బిస్కత్తు అందించింది. కుక్క ఎగిరింది. బిస్కత్తు అందనియ్యకుండా ఆమె విరగబడి నవ్వుతూ కుక్కని ఆడిస్తూంది. కుక్క బిస్కత్తు కోసం ఎగురుతూంది. దాసజనం యాపిల్‌పళ్ళకోసం ఎగురుతూంది. మైదానమంతా ఇది చూచి నవ్వుతూంది. అప్పన్న ఇది కనిపెట్టేడు. లెఫ్టినెంటు భార్య పెంకితనం, ఖాళీ బ్రాందీసీసాలో పడేసిన కాలుతున్న అగ్గిపుల్ల! అప్పన్నకి పౌరుషం భగ్గుమంది. వీనాదికి ఎగిరి దారాన్ని కరిచి పీకేద్దామనుకున్నాడు అప్పన్న. ఒకసారి రెండుసార్లు యాపిల్ గడ్డానికో, నుదుటికో, దవడకో తగిల దూరం అయిపోతూంది. సూరిగాడు నవ్వేడు. ఆమె విరగబడి నవ్వింది. ఆఫీసర్లు నవ్వేరు. గాలి నవ్వింది. జండాలు నవ్వేయి. గుడారాలు పొంగేయి. ఆకాశం పళ్లికిలించింది. భూమి డొల్లింది.

అప్పన్న మనసులో అవమానం రేగింది. అభిమానం ప్రజ్వరించింది. అభిజాత్యం పడగ విప్పింది. కలనలు గదిలో సద్దణగలేదు. అప్పన్నకి నిద్ర పట్టలేదు.

ఇంతసేపు ఘరానామనుష్యులు, ఆఫీసర్లు పోటీ లైపోయిన తరవాత మెస్సులో తందనాలాడేరు. సివిలాఫీసర్లు, మిలిటరీ ఆఫీసర్లు, ఘరానా కంట్రాక్టర్లు, ఆఫీసర్ల భార్యలు, భార్యలులేని భర్తలు, భర్తలు లేని దొరసానులు ఒకరిపక్కన ఒకరు డిన్నరు టేబిలు చుట్టూ కూర్చున్నారు. కలనలుపక్క లెఫ్టినెంటు భార్య, ఆ పక్క లెఫ్టినెంటు, అతనిపక్కన ఒక దొరసాని — అంతా తారుమారుగా కూర్చున్నారు. తెల్లటి దిరుసులతో మెస్సు బోయ్‌లు ట్రేలలో బ్రాందీ, విస్కీ, జిన్ను, రమ్ముబుడ్లు' గ్లాసులు సోడాలు తీసుకొనివచ్చి టేబిలుమీద పెట్టేరు. ఒక సివిలాఫీసరు గుటకలు మింగేడు. ఒక దొరసాని ముఖం వికసించింది. నోరూరింది. పక్కన ఉన్న ఆఫీసరు చెయ్యి ఉత్సాహంతో గొలుసు కట్టి నొక్కింది. కలనలు గ్లాసుల్లో బ్రాంది, జిన్ను, విస్కీ, రమ్ము ఎవరికి ఏది కావలిస్తే అది, కాక్‌టైలు ఎలా కావలిసివస్తే అలా కలిపి సోడాలు పోసి అందించేడు. తెలిసిన ఆడవాళ్లు జిన్నుగ్లాసులు పుచ్చుకున్నారు. జిన్ తాగితే ఆడవాళ్లకి మహా ఇదిగా ఉంటుందిట. గ్లాసులు కలిపేరు. కొంతమంది భార్యలు నసుగుతూ



పంగి సిలీఘులో తొంగిచూసే వెలుగు — ఫోటో — పి. డి. ఎస్. శెట్టి (...)

భర్తలవేపు చూస్తూ గ్లాసులు వెగటుగా చప్పరించేరు. భర్తలు కానీయండన్నట్టు నవ్వురూ చూపులతో ప్రోత్సహించేరు. దొరసానులు గ్లాసులమీద గ్లాసులు పీలుస్తున్నారు. లెఫ్టినెంటు భార్య వాళ్లకి ఏమీ తీసిపోలేదు. బోయ్‌లుతెచ్చిన కోడిమాంసం, పులావు, కోడిపకోడి, మిరపకాయ బజ్జీలు అందరు స్పూనులతోటి, ఫోర్కులతోటి నంజుకుంటూ తిన్నారు. బాగా తాగి, తిని పక్కనున్న నాట్యశాలలోకి పోయేరు. మెల్లమెల్లగా బ్యాండు రికార్డుప్లేయరు మోగుతూంది. ఆడ, మగ కౌగలించుకొని అడుగులు లయగా వేసేరు. గిర్రున తిరిగేరు. బ్యాండు గబగబా మోగింది. ఆడుతున్న జోడీలకి ఉత్సాహం రెట్టించింది. చురుకుగా త్వరత్వరగా అడుగులు వేస్తూ, రివ్వున తిరుగుతూ, చిరునవ్వులు హాలునిండా నింపుతూ, మగవారి గుండెలపై వాలిపోతూ, గుసగుసలాడుతూ జతలు నాట్యం చేసేయి. ఆ గుసగుసలకి కొన్ని ఆడముఖాలు కుంచించుకుపోయాయి. కొన్ని వికసించేయి. ముద్దులలో ముఖాలు ఎత్తుకున్నాయి. వెలుగునీడలు నాట్యమాడాయి. చప్పున బ్యాండు ఆగింది. గుప్పున దీపాలారిపోయేయి. చప్పున వెలిగేయి. . . అరే. . . ఇదంతా చూస్తున్న అప్పన్న కళ్ళు నులుముకున్నాడు. ఒక అరడజను జతలు విరిగేయి. బెంచీమీద వచ్చి కూర్చున్నాయి. వాళ్లకి పాత వాసనలు పోలేదు. కొత్త వాసనలు బలవంతాన వస్తున్నాయి. వాళ్ల ముఖాలలో ఆనందం లేదు. ముఖాలు ముడుచుకున్నాయి. జతవీడిన మొగాళ్ళు మరో జతదగ్గిరికి పోయి మొగాడి భుజంమీద చెయ్యి వేసేరు. ఈ మొగాళ్ళు ఆ మొగాళ్లకి తమ ఆడవాళ్లని అప్పగించి బెంచీలమీద కూర్చున్నారు. అందులో లెఫ్టినెంటు ఒకడు. అక్కడ కూర్చున్న ఆడవాళ్లని నాట్యానికి లేపాలని ప్రయత్నం చేసేరు. సాగలేదు. లెఫ్టినెంటు బ్రాందీకి ఆర్డరు చేసేడు. తాగి తూలుతూ ఇంటికి పోయేడు. మెస్సు తోటలో నైటుక్వీను వాసన విరజిమ్ముతూంది. అప్పన్నకి లెఫ్టినెంటు భార్య కనిపించలేదు. కలనలుకూడా. రాత్రి పన్నెండు గంటలైంది. నాట్యశాలనుండి ఆడవాళ్ళు, మగవాళ్లు తూలుతూ తుళ్లుతూ స్కూటర్లమీద, మోటారుసైకిళ్లమీద, కార్లమీద తుర్రు తుర్రుమన్నారు. అప్పన్న అన్ని పనులు చేసుకొని కలనలు గది వరండాలో పడుకున్నాడు. వెన్నెల పిండారబోస్తూంది. కొద్దిగా చలి వేస్తూంది. కప్పుకున్న రుగ్గులు చలికి ఆగడంలేదు. దూరంగా నక్కలు కూతవేస్తున్నాయి. కలనలు గదిలో సద్దణగ లేదు. అప్పన్నకి నిద్ర పట్టలేదు.

కలనలు గది తెరుచుకుంది. "ఎవరక్కడ? అమ్మగారిని దిగబెట్టేయి!" ఆజ్ఞాపించేడు కలనలు.

అప్పన్న లేచి నిలుచున్నాడు. అమ్మగారు తూలుతూంది. అమ్మగారు పేలుతూంది. అమ్మగారిని కసిగా చూసేడు. ఆమెను దిగబెట్టడానికి వెళ్లిన అప్పన్న ఒక గంట అయాక వచ్చి పడుకున్నాడు. కలనలు గదిలో సద్దణగింది. అప్పన్నకి నిద్ర పట్టింది. కాని మరునాడు అప్పన్నకి డిస్చార్జ్ అయింది! ★